నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి

రామకృష్ణానగర్ పార్కులో రూ.4.50 లక్షలతో వాచ్‌మెన్ రూమ్ ప్రారంభం

అంబర్‌పేట, ఆగస్టు 25 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ రామకృష్ణానగర్ పార్కులో రూ.4.50లక్షల వ్యయంతో నిర్మించిన వాచ్‌మెన్ రూమ్, రెండు వాష్‌రూమ్‌లను డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆదివారం ప్రారంభించారు. ఈ వాచ్‌మెన్ రూమ్ నిర్మాణానికి వెచ్చించిన నిధులు మొత్తం ఎమ్మెల్యే తన సొంతంగా భరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో చిన్న చిన్న పనులు, బోరింగుల ఏర్పాటు వంటివి తానే సొంతంగా ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. అత్యవసరమైన పనులను కూడా సొంత నిధులు ఖర్చు పెట్టి చేయించడం జరిగిందన్నారు. రామకృష్ణానగర్‌లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కాలనీవాసులకు సూచించారు. వీధి లైట్లు, డ్రైనేజీ, మంచినీరు, పారిశుద్ధ్య సమస్య వంటివి ఏవి ఉన్నా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు అఫ్రోజ్‌పటేల్, శ్రీరాములుముదిరాజ్, పి.గెల్వయ్య, మిర్యాల రవీందర్, టి.రమేష్, పి.చంద్రశేఖర్‌గౌడ్, మిర్యాల శ్రీను, ఎన్.వెంకటరమణ రాజు, శ్రీహరి, నరహరి, బాబు, జె.బాల్‌రాజు, రమేష్, రామకృష్ణనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి హరిప్రసాద్, కోశాధికారి వెంకటేశ్వరరావు, ప్రతినిధులు వేమన్‌రెడ్డి, శ్రీహరి, రామకృష్ణ, వర్మ, బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణానగర్ పార్కులో కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి వాచ్‌మెన్ రూమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

బస్తీ అభివృద్ధికి కృషి



నూతన సభ్యులను సన్మానిస్తున్న బస్తీ పెద్దలు

మెహిదీపట్నం, ఆగస్టు 25: కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ హరిదాస్ పురా బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బోగి మహేష్, కార్యదర్శిగా డి.శ్రీకాంత్‌రావు,కోశాధికారులుగా ముత్యాల నాగరాజు, మాసూరి రవి తేజలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన బోగి మహేష్ మాట్లాడుతూ బస్తీ అభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, పరమేష్,విజయ్ ఆనంద్, రాజేష్, బాలక్‌దాస్,బాల్‌రాజ్,దేవరాజ్, నాగరాజ్,అంజనీ కుమార్ పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

సిరుగుమల్లె రాజువస్తాద్(దసరా ఉత్సవ సమితి సలహాదారు)

మెహిదీపట్నం, ఆగస్టు 25: చారిత్రాత్మక గోల్కొండ కోట మతసామరస్యానికి ప్రతీక అని,దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి కృషి చేస్తామని దసరా ఉత్సవ సమితి ,హిందూ సేవా సమాజ్ సలహాదారు,మైత్రీ పీస్ కమిటీ అధ్యక్షులు సిరుగు మల్లె రాజు వస్తాద్ అన్నారు. ఆదివారం గోల్కొండలో ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామని, ఈ సారి కూడా అదే స్థాయిలో నిర్వహిస్తామన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

చిక్కడపల్లి,ఆగస్టు 25 : ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని వాటర్‌వర్క్స్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (బీఆర్‌టీయూ) ప్రధాన కార్యదర్శి బి.కిరణ్‌కుమార్ ఆదివారం ఇందిరా పార్కులో నిర్వహించిన సమావేశంలో డిమాండ్ చేశారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

చిక్కడపల్లి,ఆగస్టు 25: ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రభుత్వమే నేరుగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఇందిరా పార్క్ ధర్నాచౌక్‌లో శాంతియుత ధర్నా నిర్వహించారు. ఎంపీ ఈటల రాజేందర్ హాజరై ఓట్ సోర్సింగ్ ఉద్యోగుల ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మధ్యవర్తుల దోపిడీ లేకుండా ప్రభుత్వ ఉద్యోగులకు ఏవిధంగా వేతనాలు ఇస్తున్నారో అదే విధంగా ఓట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలతో పీఎఫ్, హెల్త్‌కార్డులు ఇవ్వాలని అన్నారు. జేఏసీ కమిటీ అధ్యక్షుడు పులి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి బొల్లం గోవర్ధన్, కోశాధికారి కొటాల సంతోష్ కుమార్, వినోద్, విజయ లక్ష్మి, జే.సంధ్య, శ్రీధర్, జె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలని 30న ధర్నా

అంబర్‌పేట, ఆగస్టు 25 : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న ఇందిరా పార్కు వద్ద ధర్నాను నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు, ప్రధాన కార్యదర్శి పొగపంగి నాగరాజులు తెలిపారు. విద్యానగర్‌లో ఆదివారం వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాలలో 80 శాతం గురుకులాలకు పక్కా భవనాలు లేవని, వాటికి సొంత భవనాలు కట్టించాలన్నారు. అలాగే విద్యార్థులకు ఇప్పటి వరకు సబ్జెక్టుల వారీగా పుస్తకాలు, దుస్తులు, ట్రంకు పెట్టెలు, కాస్మోటిక్స్ వస్తువులు, దుప్పట్లు, దోమతెరలు ఇవ్వలేదని, వెంటనే వాటిని అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ నెల 30న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.ప్రణయ్, మంద నవీన్, రాష్ట్ర నాయకులు మామిడాల ప్రవీణ్, తీగల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి కీర్తిని చాటిన పింగళి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ మధుసూదనాచారి

ముషీరాబాద్, ఆగస్టు 25 : చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా ఆదివారం జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య సంస్మరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి ముఖ్య అతిథిగా పాల్గొని పింగళి వెంకయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీ సూచనతో త్రివర్ణ పతాకం రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య తెలుగు వారు కావటం గర్వాకారణ మన్నా రు. తెలుగు జాతి కీర్తిని జాతీయ స్థాయిలో నిలిపారని కొనియాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గో సంరక్షకులు గోపాలకృష్ణ మూర్తి, తుమ్మల పల్లి రామ సత్యనారాయణ, పీఎస్ఆర్ మూర్తి పాల్గొన్నారు.

మహిళలు రాజకీయాల్లో రాణించాలి

బంగారు శృతిని సన్మానిస్తున్న మహిళలు

కాచిగూడ,ఆగస్టు 25: మహిళలు రాజకీయాల్లోకి రాణించినప్పుడే సమాజం బాగుపడుతుందని,మగవారితో సమానంగా రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి పిలుపునిచ్చారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.తులసీ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బంగారు శృతి హాజరై మాట్లాడుతూ మహిళల కోసం ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి దశరథలక్ష్మి,కార్యవర్గ సభ్యులు పార్వతి, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే

వృద్ధ దంపతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్

మెహిదీపట్నం, ఆగస్టు 25: పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి కృషి చేస్తామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. ఆదివారం టోలిచౌకి ఎమ్మెల్యే కార్యాలయం వద్ద హకీంపేట్‌కు చెందిన వృద్ధ దంపతులు ఎమ్మెల్యేను కలిసి తమకు డబుల్‌బెడ్‌రూం ఇప్పటికీ రాలేదని ఫిర్యాదు చేశారు. ఏడు సంవత్సరాల క్రితం తమ ఇల్లు వర్షం నీటిలో కొట్టుకుపోయిందని, తాము అద్దె ఇంట్లో దయనీయంగా జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడిందని ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ. నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు స్వాతంత్ర్య సమరయోధులకు పురస్కారాలు

తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 25: కమలాకర చారిటబుల్ ట్రస్టు, కమలాకర లలిత కళాభారతి సంయుక్తాధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వాతంత్ర్య సమరయోధులు నూతి శంకరరావు, కె. చంద్రప్రకాశరావుకు పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు భారతి కమలాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుల్తాన్‌బజార్‌లో గల శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో సోమవారం సాయంత్రం పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వ న్యూఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ ఎస్.వేణుగోపాలచారి, విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ కె.వి రమణాచారి, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ శేష శయనారెడ్డి, జస్టిస్ రజిని, సీనియర్ సంపాదకులు పి. విజయబాబు,ధర్మ ప్రచారకులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఈస్ట్‌జోన్ డీసీపీ డా.బాలస్వామి, అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య

అంబర్‌పేట, ఆగస్టు 25: రాబోవు గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈస్ట్‌జోన్ డీసీపీ డా.బాలస్వామి అన్నారు. అంబర్‌పేటలోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్‌హాల్‌లో ఈస్ట్‌జోన్ పరిధిలో ఉన్న అన్ని గణేష్ మండపాల నిర్వాహకులతో ఆదివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన డీసీపీ మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు నవరాతులన్నీ రోజులు మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి పుకార్లను నమ్మవద్దని, అనుమానితుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మండపాల వద్ద నిర్వాహకులు రాత్రిపూట కచ్చితంగా పడుకోవాలని తెలిపారు. డీజేలకు అనుమతి లేదన్నారు. ఎప్పటికప్పుడు పోలీసులతో సంప్రదిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య, కాచిగూడ ఏసీపీ రఘు, అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ డి.అశోక్, కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్, నల్లకుంట ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్‌రావు, ఇతర పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న అతిథిలు

కాచిగూడ,ఆగస్టు 25: విద్యార్థులు కొత్త ఆలోచనలతో దేశాభివృద్ధికి తోడ్పడాలని, లక్ష్యంతో చదువుతే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పలువురు వక్తలు అన్నారు. మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకట్‌రావు అధ్యక్షతన పది, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆదివారం కాచిగూడ మున్నూరుకాపు మ్యాడం అంజయ్య హాల్లో ప్రతిభా పురస్కరాలను ప్రొహిబిషన్,ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.సత్యనారాయణ, నాచారం లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ ఎస్.అన్నపూర్ణ తదితరులు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే విజయం సాధిస్తారని, సమాజంలో ఆత్మస్థైర్యం, నీతి, నిజాయితీలతో కూడిన సంస్కారాన్ని అందించే విద్య ప్రతి విద్యార్థి అంది పుచ్చుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రస్టీలు పన్నాల విష్ణువర్ధన్, పిల్లి శ్రీనివాస్ రావు, ఆకుల నగేశ్, వై.దేవేందర్, ఎ.చంద్రశేఖర్, డి.రాఘవేందర్ పాల్గొన్నారు.

మల్లేపల్లి ధోబీఘాట్‌ను అభివృద్ధి చేయండి

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లోని ఆగాపురాలో ఉన్న ధోబీఘాట్‌ను అభివృద్ధి పరచాలని కోరుతూ ధోబీఘాట్ అభివృద్ధి సంఘం నాయకులు ఆదివారం నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఓ వ్యక్తి తప్పుడు పత్రాలతో ధోబీఘాట్ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించాడని,వెంటనే అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కార్పొరేటర్ జాఫర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.
– మెహిదీపట్నం ఆగస్టు 25

మెరిట్ అవార్డు ప్రదానం

వర్ణికకు అవార్డును అందజేస్తున్న దేవేందర్

కాచిగూడ,ఆగస్టు 25: ఇంటర్మీడియట్ పరీక్షలో అత్యధిక మార్కులతో ప్రతిభ కనబర్చిన కుమారి కాసులు వర్ణికకు మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు దేవేందర్ ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. పేద, తల్లిదండ్రులు లేని విద్యార్థులను మున్నూరుకాపు ట్రస్ట్‌బోర్డు విద్యా పరంగా ఉన్నత చదువులు చదవడానికి అన్ని సౌకర్యాలు కల్పించడం శుభసూచికమని కుమారి కాసులు వర్ణిక సంతోషాన్ని వ్యక్తం చేశారు.

జేఎన్‌ఏఎఫ్‌ఏయూ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆదివారం నిర్వహించిన బోనాల వేడుకలలో బీసీ,రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రెడ్డి జన సంఘం సలహాదారులు,ఆలయ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కంచర్ల దశరథ్‌రెడ్డి,ఆలయ దాతలు వేమిరెడ్డి నర్సింహారెడ్డి,కాశిరెడ్డి పాండురంగారెడ్డి,వంగాల సంజీవరెడ్డి తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం వెండి బోనం,ఇతర బోనాలు, పోతరాజుల నృత్యాలతో అమ్మవారి వద్దకు తరలివచ్చారు. – సుల్తాన్‌బజార్

మైథిలీ ఆర్ట్స్ అకాడమీ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మైథిలీ ఆర్ట్స్ అకాడమీ 10వ వార్షికోత్సవం ఆదివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.భారత్ వరల్డ్ రికార్డ్స్ యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ లయన్ కే.వి రమణారావు మైథిలీ ఆర్ట్స్ అకాడమీ పేరును యూనివర్సల్ బుక్ ఆఫ్ సమక్షంలో ప్రముఖ నాట్య గురువు మైథిలీ దినకరన్‌కు అభినందనలు తెలుపుతూ అందజేశారు.
– రవీంద్రభారతి

'జాతి నిర్మాణానికి మహిళా సాధికారతే సోపానం'

అబిడ్స్, ఆగస్టు 25: మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఐఫియా, టీర్‌టీఎఫ్ సదస్సులో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో అఖిల భారత విద్యా సంఘాల సమాఖ్య (ఐఫియా) తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) సంయుక్తంగా ఆదివారం సదస్సు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా సాధికారత కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా తెలంగాణలో మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించడానికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. సాధికారతలో భాగంగానే అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనలో మహిళలను సంపూర్ణ భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ప్రొ.శాంతి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల మూర్తి స్మారక పురస్కారం ప్రదానం

స్మారక పురస్కారాన్ని అందజేస్తున్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 25: శలాక రఘునాథశర్మ సాహిత్య సేవను వక్తలు ప్రశంసించారు. డీఎల్ఎన్‌మూర్తి స్మారక సమితి ఆధ్వర్యంలో సుల్తాన్‌బజార్‌లో గల శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం దుగ్గిరాల మూర్తి స్మారక పురస్కారం ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. మహామహోపాధ్యాయ, సంస్కృతాంధ్రపండితులు శలాకర ఘునాథశర్మకు పద్యకవి డీఎల్ఎన్‌మూర్తి పేరిట నెలకొల్పిన పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఓయు తెలుగు శాఖ ఆచార్యులు సాగి కమలాకరశర్మ, సమితి అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, కార్యదర్శి మరుమాముల దత్తాత్రేయశర్మ, ఆచార్య ఫణీంద్ర, సాధన నరసింహాచార్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవకులకు పురస్కారాల ప్రదానం

యిత్రి సూరేపల్లి విజయ,కొత్తూరి లీలావతి తదితరులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి పలువురికి పురస్కారాలు ప్రదానం చేశారు.

రవీంద్రభారతి,ఆగస్టు 25: తెలుగు సాంస్కృతిక సాహితీ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీశంకర్ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో సామాజిక సేవకులకు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా తెలంగాణ కార్యనిర్వహణ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంద్దంకి నాగేశ్వరరావు, జోగులాంబ దేవాలయం కార్యనిర్వహణ అధికారి రాజోలి సురేంద్రకుమార్,రచ

దీన్‌దయాళ్ నగర్ కమిటీ అధ్యక్షుడిగా నరేష్

నూతన కమిటీ అధ్యక్షుడు నరేష్‌ను సత్కరిస్తున్న బీఆర్ఎస్ నేత ముఠా జయసింహ

ముషీరాబాద్, ఆగస్టు 25: అడిక్‌మెట్ డివిజన్ దీన్‌దయాళ్ నగర్ బస్తీ కమ్యూనిటీ ప్రెసిడెంట్‌గా ఎస్ నరేష్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడుగా ఎస్ నరేష్, ఉపాధ్యక్షుడిగా ఎ.శ్రవణ్, ప్రధాన కార్యదర్శిగా ఎ.శ్రవణ్, కార్యదర్శిగా ఎల్ రాము, కోశాధికారులుగా పి.శ్రీనివాస్, జి.ధీరజ్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భగా నూతన కమిటీ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం నేత ముఠా జయసింహ అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పితామహుడు బిందేశ్వర్

బిందేశ్వర్ ప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దానకర్ణాచారి,వంశీ

కాచిగూడ,ఆగస్టు 25: బిందేశ్వరి ప్రసాద్ మండల్ 1993లో మండల్ కమిషన్ అమలు చేయడం ద్వారా బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లను కేంద్రం అమలు చేయడం జరిగిందని ఓబీసీ ఉద్యోగుల సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు వి.దానకర్ణాచారి అన్నారు. కాచిగూడలోని ఓబీసీ కార్యాలయంలో ఆదివారం దివంగత బిందేశ్వర్ ప్రసాద్ 106 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి దానకర్ణాచారి,వంశీ పూలమాలలు వేసి నివాళులర్పించారు.బీపీ మండల్ జయంతి,వర్ధంతి వేడుకలు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇబ్రహీంబాగ్ ఎస్‌సీఆర్పీ సొసైటీ అధ్యక్షుడిగా వినాయక దయానంద్

మెహిదీపట్నం, ఆగస్టు 25 : కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ ఇబ్రహీంబాగ్ ఎస్‌సీఆర్పీ సొసైటీ అధ్యక్షుడిగా వినాయక దయానంద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బస్తీ సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు దయానంద్ తెలిపారు.తనకు ఎస్‌సిఆర్‌పి సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్న వారందరికీ రుణపడి ఉంటానని చెప్పారు. కమిటీ ఉపాధ్యక్షులుగా వినాయక శ్రీనివాస్,వినాయక సాయి కుమార్,ప్రధాన కార్యదర్శిగా వినాయక సతీష్‌కుమార్,కోశాధికారిగా వినాయక శ్రవణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా కత్తి రమేష్,వినాయక అశోక్,క్రీడా కార్యదర్శులుగా వినాయక వెంకటేష్,గన్నపాక శ్రీనివాస్,విద్యా కార్యదర్శిగా మాదాస్ అరుణ్‌కుమార్,కార్యనిర్వాహక కార్యదర్శులుగా గన్నా పాక వెంకటేష్,వినాయక ప్రభాకర్ ఎన్నికయ్యారు.